## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 13(అనంత ప్రభ )
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో నల్లబోతుల బాబయ్య భార్య నల్లబోతుల వెంకటమ్మ మూడో వర్ధంతి సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. రాయలచెరువు గ్రామానికి చెందిన నల్లబోతుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు భోజన సదుపాయం కల్పించగా, ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మాట్లాడుతూ నల్లబోతుల కుటుంబము నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి ఆశ్రమంలోని వృద్ధుల తరఫున కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లబోతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని వృద్ధులకు సేవలందించారు.

## జ్వరం కేసులకు తప్పనిసరి రక్త పరీక్షలు



యాడికి, జనవరి 13 (అనంత ప్రభ )
యాడికి మాజీ టీడీపీ మండల కన్వీనర్ మాదాల అనిల్ యాడికి మండల ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశా–రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని, సంక్రాంతి పండుగ రైతుల కష్టఫలితాన్ని ప్రతిబింబించే మహత్తరమైన పండుగలని, కుటుంబ సభ్యుల మధ్య ఐక్యతను, గ్రామీణ సంస్కృతిని మరింత బలపరిచే పర్వదినాలుగా నిలుస్తాయన్నారు. భోగి వేడుకలతో కష్టాలను విడిచిపెట్టి, సంక్రాంతితో కొత్త ఆశలు, కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని, కనుమ పండుగతో గ్రామీణ జీవన విలువలను గుర్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యాడికి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని, రైతాంగం పండుగను సమృద్ధిగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగలు

## తెలుగు సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ




యాడికి, జనవరి 13 (అనంత ప్రభ )
యాడికి మాజీ టీడీపీ మండల కన్వీనర్ మాదాల అనిల్ యాడికి మండల ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని, సంక్రాంతి పండుగ రైతుల కష్టఫలితాన్ని ప్రతిబింబించే మహత్తరమైన పండుగలని, కుటుంబ సభ్యుల మధ్య ఐక్యతను, గ్రామీణ సంస్కృతిని మరింత బలపరిచే పర్వదినాలుగా నిలుస్తాయన్నారు. భోగి వేడుకలతో కష్టాలను విడిచిపెట్టి, సంక్రాంతితో కొత్త ఆశలు, కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని, కనుమ పండుగతో గ్రామీణ జీవన విలువలను గుర్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యాడికి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని, రైతాంగం పండుగను సమృద్ధిగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగలు మండల ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ మరోసారి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీఆర్ఏ మృతి పట్ల రెవిన్యూ సిబ్బంది ప్రగాఢ సంతాపం



యాడికి, జనవరి 13 (అనంత ప్రభ)
యాడికి మండలం కుందనకోట గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న పి.రామేశ్వరుడు (50) స్వర్గీయులు కావడంతో యాడికి తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబంలో భార్య లక్ష్మీదేవి (45), కూతురు జయలక్ష్మి (12) ఉన్నారు. జయలక్ష్మి ప్రస్తుతం ఆరో తరగతి చదువుతోంది.

## కనబడుట లేదు





తాడిపత్రి, జనవరి 13 (అనంత ప్రభ)
తాడిపత్రి టౌన్ భగత్ సింగ్ నగర్ కి చెందిన టి స్టాల్ లక్ష్మీ నారాయణ నాయక్ కుమారుడు దీప్ నాయక్ కనిపించడం లేదు ఉదయాన్నే గ్రౌండ్ కు పోతున్నాను అని చెప్పి ఇంత వరకు ఇంటికి పోలేదు
కనిపిస్తే 9959858092 కిసమాచారం ఇవ్వగలరు

## నేడే జల్లిపల్లి లో సంక్రాంతి సంబరాలు ప్రారంభం




కూడేరు, జనవరి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో 14-1-2026 తేదీ బుధవారం రోజున పయ్యావుల బ్రదర్స్ ఆశీస్సులతో జల్లిపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సాయంత్రం 4:00 గంటలకు ముగ్గుల పోటీ ను నిర్వహిస్తారు. 15-1-2026 తేదీ గురువారం రోజున ఉదయం 8 గంటలకు పరుగు పందెలు (రన్నింగ్) అదేరోజు ఉదయం 9 గంటలకు కబడ్డీ, పోటీ, మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి (మహిళలకు) తాడు లాగుడు పోటీలు, మరియు మధ్యాహ్నం 3:00 గంటలకు (మహిళలకు) కుర్చీ లాట , గురువారం 15వ తేదీన మధ్యాహ్నం 4:00 ఇరుసు పోటీ జూనియర్స్ రెండవ క్యాటగిరీలో నిర్వహిస్తారు. అదే రోజున రాత్రి 8 గంటలకు చెక్కభజన పోటీలు జరుగును. అలాగే 16-1-2026 తేదీ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు (జనరల్) రాతి దూలం లాగుడు పోటీలు, మరియు స్లో బైక్ రైస్ మరియు సాయంత్రం 6 గంటలకు ఆర్కెస్ట్రా నిర్వహించబడతాయి. ఆసక్తి గలవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సాహ బహుమతులను అందించబడుతాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ పోటీలలో పాల్గొనడానికి వచ్చినటువంటి ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పయ్యావుల బ్రదర్స్ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాలకు 9652633918 ,9989454533,8096603044,9849141502, పై నంబర్లను సంప్రదించగలరు.

## జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




యాడికి, జనవరి 13 (అనంత ప్రభ)
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యాడికి మండల మహిళల కోసం జెసి ఫ్యామిలీ సహకారంతో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మండల వ్యాప్తంగా 167 మంది మహిళలు పాల్గొన్నారు. పోటీల ఫలితాలను జనసేన యాడికి మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ ప్రకటించారు. నారాయణస్వామి కాలనీకి చెందిన రంగం రేణుక 5వ స్థానం దక్కించుకోగా, ఆమెకు బహుమతిగా 3 బర్నర్ గ్యాస్ స్టవ్, ప్రెషర్ కుక్కర్ సెట్ మరియు మిక్సీతో కూడిన కంప్లీట్ కిచెన్ సెట్‌ను సునీల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలాంటి ముగ్గుల పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ముగ్గులను అందంగా తీర్చిదిద్దే మహిళలకు ఇంటి పరిసరాలు మా–త్రమే కాకుండా ఊరిని కూడా పరిశుభ్రంగా తీర్చిదిద్దే శక్తి ఉందని పేర్కొన్నారు. మహిళలందరూ గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళలు సామాజిక సేవా, రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. యాడికి మండల ప్రజలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జాకీర్ హుస్సేన్, మధు ఆచారి, పప్పు వెంకటేశ్, నాగభూషణం, దస్తగిరి, సోమరాజేష్ బాబు, ఓబయ్య, అల్లా తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా సురక్ష వాహనం ద్వారా అవగాహన సదస్సులు




అనంతపురం, జనవరి 13 (అనంత ప్రభ)
జిల్లాలోని ప్రజలు సైబర్ నేరాలలో ఇరుక్కుపోకుండా ఉండేందుకు ప్రజలలో అవగాహన తేవడం ముఖ్యమని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ సంకల్పించారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ సైబర్ నేరాల అనర్థాలపై చైతన్యం తీసుకురావడానికి సురక్ష డిజిటల్ డిస్ప్లే వాహనాన్ని రంగంలోకి దింపారు. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అదానీ గ్రూప్ వారి సహకారంతో 2025 ఏప్రిల్ 17న ప్రారంభించిన డిజిటల్ డిస్ప్లే అవగాహన వాహనం ద్వారా సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మత్తు పదార్థాల దుర్వినియోగం, మహిళలపై నేరాలు, రోడ్డు భద్రత వంటి కీలక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అధునాతన ఎల్ఈడీ స్క్రీన్లు మరియు ఆడియో–విజువల్ సాంకేతికతతో కూడిన ఈ వాహనం ద్వారా గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రదేశాలు మరియు రద్దీ ప్రాంతాల్లో ప్రభావవంతమైన సందేశాలు ప్రసారం చేస్తున్నారు.

ఈ డిజిటల్ డిస్ప్లే అవగాహన వాహనం (సురక్ష వాహనం) క్యాంపెయిన్ ద్వారా ఇప్పటివరకు 38 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 760 గ్రామాలు కవర్ చేశారు. సుమారు 7,60,000 మంది ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ...228 పాఠశాలలు మరియు 152 కళాశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల ద్వారా సుమారు 5,00,000 మంది విద్యార్థులను చేరుకున్నారు. అదేవిధంగా 15 పట్టణాలలో ఈ కార్యక్రమం ద్వారా సుమారు 45,000 మంది ప్రజలకు చైతన్యం కల్పించబడింది.
సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, నకిలీ కాల్స్/సందేశాలు, గుర్తింపు దొంగతనం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ, వ్యక్తిగత సమాచార భద్రత, సురక్షిత డిజిటల్ చెల్లింపులు, సైబర్ నేరాలపై 1930 హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాల్సిన విధానాన్ని వివరించారు.

మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహనలో మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలను వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాల్సిన ప్రారంభ లక్షణాలు, య–ువతను మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉంచే చర్యలు, కౌన్సెలింగ్ మరియు పునరావాసంపై దృష్టి సారించారు.

మహిళలపై నేరాల నియంత్రణపై మహిళల చట్టపరమైన హక్కులు, సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పిస్తూ, వేధింపులు, గృహ హింస, వెంటాడటం వంటి ఘటనలను వెంటనే పోలీసులకు లేదా హెల్ప్‌లైన్లకు తెలియజేయాలని సూచించారు.
రోడ్డు భద్రతపై అవగాహనలో హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడపరాదని, పాదచారుల భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటన ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ప్రజలకు వివరించారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటిని రాజకీయంగా దెబ్బతీయడానికి కుట్రలు



అనంతపురం, జనవరి 13 (అనంత ప్రభ)
అందుకే రోజుకో వివాదాన్ని ఆయనపై నెట్టుతున్నారు
అనంతపురం అర్బన్ టీడీపీ నాయకుల ఆగ్రహం
ఎగ్జిబిషన్ వద్ద జరిగిన పై క్లారిటీ నాయకులు
ఎగ్జిబిషన్ నిర్వాహకులే మూకుమ్మడిగా మా వాళ్లపై దాడి చేశారు
వారిపై కేసు నమోదమవుతుందన్న భయంతో రివర్స్ డ్రామా ఆడారు
మాపార్టీలో కొందరు నాయకులు వెనకుండి ప్రోత్సహిస్తున్నారు
ఫక్రుద్దీన్ చదివిన స్క్రిప్ట్ వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు
సీనియర్ నాయకులుగా చెప్పుకుంటూ తల్లి లాంటి పార్టీని దెబ్బతీస్తున్నారు
ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి, ఆయన ఎదుగుదలను చూసే ఇలా చేస్తున్నారు
పార్టీ అధిష్ఠానం ప్రతిదీ గమనిస్తోంది.. అది మర్చిపోవద్దు
ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్న ఛానళ్లపై డిఫమేషన్ వేస్తాం
ఎన్ని కుట్రలు చేసినా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిపై ప్రజలకున్న అభిమానాన్ని ఎవరు చెరపలేరు.. టీడీపీ నాయకులు

## ఎస్టీ జాబితాలో వాల్మీకులను చేర్చాలని వాల్మీకి యాత్ర




అనంతపురం, జనవరి 13 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా పట్టణంలో ఆదేశాల మేరకు శ్రీ.మహర్షి, సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు. బుల్లెట్ లింగమయ్య గారి ఆధ్వర్యంలో ఇవాల్టి రోజు భారీగా వాల్మీకి యాత్ర నిర్వహించబడింది. సప్తగిరి సర్కిల్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర, కళ్యాణ్ దుర్గం బైపాస్ వరకు సాగింది.
ఈ యాత్రలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎస్టీ జాబితాలో వాల్మీకులను చేర్చాలని, అది కేవలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారివల్లే సాధ్యమవుతుందని నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది.
వాల్మీకులు దేశంలోని అసలు ఆదివాసీ సముదాయాల్లో ఒకరని, వారికి ఎస్టీ హోదా కల్పించకపోవడం అన్యాయమని, వాల్మీకి వర్గానికి తగిన రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యం అవసరమని నాయకులు వ్యాఖ్యానించారు.
ఈ యాత్ర వలన ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉందని, ఎస్టీ హోదా కోసం ఉద్యమం మరింత ఉధృతం కానుందని నిర్వాహకులు తెలిపారు.
సమతామూలక సమాజ నిర్మాణంలో ఇది ఒక కీలకపదక్షేపమవుతుందని వాల్మీకి సేవా దళ్ నాయకులు పేర్కొన్నారు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మంగళవారం రోజున ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, జనవరి 13 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం రోజున ఆలయ అర్చకులు స్వామివారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు రాహు కాలం పూజలో భాగంగా కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించడమైనది. స్వామివారి అభిషేకం మరియు హోమము యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వాహన అధికారి బి బాబు, మరియు ఆలయ కమిటీ చైర్మన్ జి.వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు

## బసాపురం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



కూడేరు, జనవరి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం కేంద్రానికి సమీపాన వెలసినటువంటి బసాపురం శ్రీ ఆంజనేయస్వామి వారికి మంగళవారం రోజున ఆకు పూజ , అర్చన, సింధూర కుంకుమార్చన, నైవేద్యం , మహా మంగళహారతి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల కోరిక మేరకు స్వామివారికి అనంతపురం వాస్తవ్యులైన పెద్ద ఓబుల వెంకటేశులు, లక్ష్మీదేవి వారి కుమారులు, ప్రసన్న కుమార్ గోవర్ధన్ బాబు, రోజా కుమార్తె, చార్వి శ్రీ మరియు కుటుంబ సభ్యులు స్వామి వారికి ఆకు పూజలను సమర్పించారు.

## వైసీపీ మండల పార్టీ కన్వీనర్ పూల ప్రసాద్ భౌతిక కా యానికి నివాళులు అర్పించిన దండు శ్రీనివాసులు



శింగనమల, జనవరి 13 (అనంత ప్రభ)
శింగనమల మండల వైసీపీ కన్వినర్ పూల ప్రసాద్ భౌతిక కా యానికి నివాళు లు అర్పించిన శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు
ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, టీ యన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్, శింగనమల ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి, చలమయ్య,బండమీద పల్లి ఎక్స ఎంపీటీసీ చంద్రాయుడు, ఆకులేడు ఎక్స ఎంపీటీసీ మల్లికార్జున,గుమ్మేపల్లి రంగస్వామి, చిన్న జలలాపురం శంకరయ్య, చిన్న జలల పురం ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, రాజబాబు, డీలర్ మసూద్ వలి, శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షులు వీరాంజనేయులు, నరేష్ పాల్గొన్నారు.

## వైసీపీ మండల పార్టీ కన్వీనర్ పూల ప్రసాద్ మృతదేహాన్ని నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



శింగనమల, జనవరి 13 (అనంత ప్రభ)
సింగనమల వైసిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందడంతో సింగనమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు సింగల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ సర్పంచ్ రాజు మాజీ కన్వీనర్లు చితంబరిదొర గుత్తా ఆదినారాయణ మాజీ ఎంపీపీ వెంకటేష్ మాజీ ఎంపీటీసీలు కుల్లాయప్ప వెంకట రాముడు కొయ్యగూర పెద్దన్న డీలర్ చిన్నయ్య సింగనమల గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరాంజనేయులు రత్నమయ్య అట్టే ధనుంజయ బండి వెంకటనారాయణ తదితరులు ప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది

## వైసీపీ మండల కన్వీనర్ మిత్రుడు పూల ప్రసాద్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆలూరు సాంబశివారెడ్డి



శింగనమల, జనవరి 13 (అనంత ప్రభ)
గుండెపోటుతో చికిత్స పొందుతూ గత రాత్రి పూల ప్రసాద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే శింగనమల గ్రామానికి చేరుకొని పార్థిహా దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.
పూల ప్రసాద్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.
ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.
అనంతరం తన స్నేహితుడి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.